విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 11 జనవరి 2025 8 పేజీలు

పేదోడి సొంతింటి కల సాకారం చేయాలి

- పట్టణాలలో రెండు సెంట్లు..గ్రామాల్లో మూడు సెంట్లు నివేశన స్థలాలు ఎక్కడ..?
- ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి
- ఒంగోలు నగరంలో ఇప్పటి 22వేల మందికి స్థలాలు మంజూరు
- లబ్ధిదారులకు స్థలాలు చూపించండి..
- మహాధర్నాలో సీపీఐ, ఏపీ వ్య.కా.స నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా అర్హులైన పేదలకు ఇస్తానన్న నివేశిత స్థలాలను వెంటనే మంజూరు చేయాలని, పేదోడి సొంతింటి కల సాకారం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సీపీఐ, ఏపీ వ్యవసాయ

కార్మిక సంఘం రాష్ట్ర సమితుల పిలుపు మేరకు పేదలకు నివేశిత స్థలాలు ఇవ్వాలని, భూమిలేని పేదలకు సాగు భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రకాశం జిల్లా ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా సమితుల ఆధ్వర్యంలో శుక్రవారం మహాధర్నా మిగతా 2 లో ...

కోడిపందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు

- సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు
- ఎస్పీ తుషార్ డూడి

6లో

ఆదివాసీలకు విద్యుత్ వెలుగులు

పరిశీలించిన మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పలు ఆదివాసీ తండాల్లో విద్యుత్ కాంతులను వెలిగిస్తున్నారు. యర్రగొండపాలెం నుంచి శ్రీశైలం వెళ్లే మార్గ మధ్యలో ఉన్న కొన్ని తాండాలు స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడిచినా కానీ ఇప్పటికీ విద్యుత్ కాంతులకు నోచుకోలేదు. దీనిని గుర్తించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విద్యుత్ ఉద్యోగులతో సర్వే నిర్వహించారు. మొత్తంగా 1750 ఆదివాసీల గృహాలు విద్యుత్ సరఫరాకు దూరంగా ఉన్నాయని మంత్రి దృష్టికి వచ్చింది. తక్షణమే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎలా అయినా సరే ఆ గిరిజన గ్రామాల్లో వెలుగులు నింపాలని పూర్తి స్థాయిలో సోలరైజేషన్‌కు అనుమతి ఇచ్చారు. దీంతో సుమారు రూ.2.20 కోట్లతో ఆరు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు పనులు పూర్తి చేసి 956 గిరిజన గృహాలకు విద్యుత్ సరఫరా కల్పించారు మంత్రి గొట్టిపాటి రవి కుమార్. ఇంకా 611 కుటుంబాలు టైగర్ రిజర్వ్ జోన్‌లో ఉన్నాయి. వాటిని కూడా అతి త్వరలోనే సోలార్ బ్యాటరీతో నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మిగతా 2 లో ...

పాడి రైతులకు అండగా ప్రభుత్వం

మంత్రి డోలా

విశాలాంధ్ర-ఒంగోలు : పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. మద్దిపాడు గ్రామంలో రైతు మద్దా శివరామకృష్ణ నిర్మించుకున్న మినీగోకులం షెడ్డును కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పల్లెపండుగ కార్యక్రమం క్రింద రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ నిధులతో రోడ్లు, కాల్వలు, చెక్‌డ్యామ్లు, పశువుల షెడ్డుల నిర్మాణ పనులను చేపట్టామన్నారు. ఈ క్రమంలో జిల్లాకు 1131 షెడ్డులు మంజూరు అయ్యాయని చెప్పారు. వీటిలో 1040 షెడ్డులు ప్రారంభించామని, 474 షెడ్డులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలినవి త్వరగా పూర్తి చేస్తామని, అవసరమైన వారికి కొత్త షెడ్డులను కూడా మంజూరు చేస్తామని ప్రకటించారు. రెండు పశువులు ఉన్నవారికి రూ.1.15 లక్షలు, నాలుగు పశువులు ఉన్న వారికి రూ.1.85 లక్షలు, ఆరు పశువులు ఉన్న వారికి రూ.2.30 లక్షల విలువైన మినీగోకులం షెడ్డులను మిగతా 2 లో ...

ఘనంగా మంత్రి 'అనగాని' జన్మదిన వేడుకలు

ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య.

- విశాలాంధ్ర - ఒంగోలు

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

7లో

గూడు కల్పించేంత వరకు పోరాటం

- ఇళ్ల స్థలాల కోసం జిల్లా వ్యాప్తంగా నినదించిన పేదలు
- బాపట్ల, చీరాలలో అర్హులతో కలిసి భారీ ప్రదర్శన
- హామీలు అమలు చేయాలని మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : పేదలు నివాసం ఉండేందుకు గూడు కల్పించేంత వరకు సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విశ్రమించక పోరాటం సాగిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ తెలిపారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బాపట్ల జిల్లాలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ అర్హులతో కలిసి భారీ ప్రదర్శన చేసి అధికారులకు అర్జీలు అందజేశారు. బాపట్ల, చీరాల పట్టణాల్లోని ప్రధాన రహదారుల్లో ప్రదర్శన నిర్వహించి తహశీల్దారు కార్యాలయంలో అధికారులకు వ్యక్తిగత అర్జీలు ఇచ్చారు. అనంతరం బాపట్ల తహశీల్దారు కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ ప్రజలకు కనీస అవసరాలైన కూడు గూడు కల్పించటంలో ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తూ కాలయాపన చేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వంలో సెంటు సెంటున్నర స్థలాలు ఇచ్చారని నేను అధికారంలోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇస్తానని నారా చంద్రబాబునాయుడు హామీ ఇవ్వటంతో పాటు అధికారంలోకి వచ్చిన తరువాత కూడా చంద్రబాబు అదే హామీని గుర్తు చేసి ఏడు నెలలు గడుస్తున్నా నేటి ఇంటి స్థలాలపై ఊసే లేదన్నారు. పేదల బాధలు పట్టవా పేదల గోడు వినపడదా అంటూ విల్సన్ ప్రశ్నించారు. అధికారం కోసం హామీలు ఇవ్వటమే కానీ అమలు చేసేందుకు ఎందుకు తాత్సారం మిగతా 2 లో ...

ఘనంగా ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని పలు గ్రామాలలో ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సంతనూతలపాడు చెన్నకేశవ స్వామి ఆలయం త్రిపురాంతక స్వామి ఆలయం శ్రీ దేవి శ్రీభూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ఆలయాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పూజారులు పి చక్రాచార్యులు డి.రమణాచార్యులు వి.నాగ సాయి కృష్ణ శర్మ పి అజయ్ బాబు కోదండ రామస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సందర్శించి తిలకించారు.

గూడు కల్పించేంత వరకు పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారని మండిపడ్డారు. ఒకే ఇంటిలో నాలుగైదు కుటుంబాలు నివాసం ఉంటున్నారని ఎంత కష్టమో ఆలోచించాలని తెలిపారు. పేదలకు గూడు కల్పించేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు. అనంతరం అర్జీదారులతో కలిసి అర్జీలు అందజేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు పందులు ఉండటానికి కూడా పనికిరావని చెప్పిన చంద్రబాబు నేడు ఇళ్ల స్థలాలు ఇచ్చిన హామీ మేరకు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. కార్పొరేట్ శక్తులకు, బడాబాబులకు ప్రభుత్వ స్థలాలు అప్పనంగా ఇస్తున్న ప్రభుత్వాలు పేదలు తలదాచుకునేందుకు ఇళ్ల స్థలాలు ఎందుకు ఇవ్వటం లేదని మండిపడ్డారు. ఇంటి నిర్మాణం కోసం రూ, 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్ మాట్లాడుతూ పేదలకు కష్టాలు తమకేమీ పట్టనట్లు ప్రభుత్వాలు నిద్రలో నటిస్తున్నాయన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చేస్తున్న ఈ పోరాటం ఆరంభం మాత్రమే అని మున్ముందు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బక్కా రామ కృష్ణారెడ్డి, పట్టణ కార్యదర్శి ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, మామిడిబత్తుల అశోక్, ముత్తిరెడ్డి శ్రీనివాసరావు తదితరులున్నారు.

విద్యుత్ వెలుగులు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. గిరిజనుల్లో చెంచులు చాలా పేదరికంలో ఉన్నారు. వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదల సేవే మాధవ సేవ అని ప్రభుత్వం నమ్ముతుందని అన్నారు. దీనిలో భాగంగానే పలు గిరిజన తండాల్లో విద్యుదీకరణ చేపట్టినట్లు పేర్కొన్నారు. త్వరలోనే టైగర్ జోన్ లో ఉన్న మిగిలిన చెంచుల కుటుంబాలకు సోలార్ ద్వారా విద్యుదీకరణ చేపడుతామని స్పష్టం చేశారు. అలానే చెంచుల వ్యవసాయానికి సోలార్ ద్వారా కరెంటు ఇస్తామని హామీ ఇచ్చారు. అన్ని విధాల ప్రభుత్వం నుంచి వారికి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. చెంచులకు ఉపాధి హామీ పథకంలో భాగంగా పని దినాలు కల్పిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలోనే గిరిజనులకు సమాన హక్కులు కల్పన జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు.

'వెలిగొండ'ను పూర్తిచేస్తాం

- మార్కాపురంను జిల్లా చేస్తాం
- మంత్రి గొట్టిపాటి వెల్లడి

విశాలాంధ్ర-మార్కాపురం : పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేసి ఈ ప్రాంతానికి కృష్ణా జలాలను అందిస్తామని రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. వైసీపీ పార్టీ నుంచి 10 మంది మునిసిపల్ కౌన్సిలర్లు, ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మునిసిపల్ మాజీ ఇన్‌చార్జి చైర్మన్ ఎస్‌కె షెక్షావలితో పాటు పలువురు టీడీపీలోకి చేరిన సందర్భంగా శుక్రవారం రాత్రి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గొట్టిపాటి మాట్లాడుతూ కృష్ణా జలాలను అందించడంతో పాటు మార్కాపురంను జిల్లా చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రజలు మరింత ఆదరించాలని కోరారు. గత ఆరు మాసాల ఎన్డీఏ పాలనలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని అన్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు రావాలంటే అనేక ఇబ్బందులు ఉండేవని, తమ ప్రభుత్వం వచ్చిన తరువాత 1వ తేదీన అందిజేస్తున్నామని గుర్తు చేశారు. మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి ఇంత పెద్ద ఎత్తున టీడీపీలోకి చేరడం ఆనందంగా ఉందని వారందరినీ మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని మంత్రి గొట్టిపాటి అన్నారు. రాష్ట్ర సాంఘిక శాఖా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో అట్టడుగు వర్గాలైన దళితులు, బలహీన వర్గాలు, మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో సాంఘిక సంక్షేమశాఖను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, దీంతో అట్టడుగు వర్గాలకు తీరని అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రాంతానికి వరప్రసాదమైన పూలసుబ్బయ్య ప్రాజెక్టును పూర్తి చేయడంతో పాటు మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని అప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధిలోకి పయనిస్తుందని అన్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన నాయకులకు, మునిసిపల్ కౌన్సిలర్స్‌కు ఆయన సాదరంగా స్వాగతం పలికి పార్టీలోకి ఆహ్వానించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ఎం అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలోకి దూసుకెళ్తుందని అన్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన మాజీ ఏఎంసీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల టీడీపీ ఇన్‌ఛార్జిలు గూడూరి ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు.

పాడి రైతులకు అండగా ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

90 శాతం రాయితీతో మూడు కేటగిరీలుగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదే విధంగా కోళ్లు, గొర్రెలు, మేకల సంఖ్యను బట్టి వాటి పెంపకందార్లకు కూడా 70 శాతం రాయితీతో గోకులం షెడ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్నది ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రాబాబునాయుడు లక్ష్యమని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమపై ఆధారపడిన రైతులను ప్రోత్సహించి వారికి అవసరమైన పెద్దుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. సంక్రాంతి అంటేనే పశువుల పండుగ అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అందుకే సంక్రాంతిలోపే వీటిని అందుబాటులోకి తెచ్చే చర్యలలో భాగంగా ఈ నెల 10, 11, 12 తేదీలలో పండుగ వాతావరణంలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు చెప్పారు. పాడి రైతులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, గతంలోనూ రైతులకు సైలేజ్ గడ్డిని అందించిందని ఆయన గుర్తు చేశారు. పశువుల షెడ్లు నిర్మించుకునే స్థలం లేనివారికి వాటిని నిలిపి ఉంచేలా పశువుల హాస్టళ్లను ఏర్పాటు చేసే విషయాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. స్వయం శక్తితో ఎదిగేవారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జె.డి. బేబీరాణి, డ్వామా పి.డి. జోసఫ్ కుమార్, డి.పి.ఓ. వెంకట నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, తహశీల్దార్ సుజన్ కుమార్, ఇతర అధికారులు. స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో సైడు కాల్వలు అవసర మైన వీధులను వారు పరిశీలించారు.

పేదోడి సొంతింటి కల సాకారం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు వంతున నివేశిత స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షల స్థానంలో, రూ.4 లక్షలు ఇస్తానని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ మేరకు జిల్లాలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నివేశిత స్థలం ఇవ్వాలని, అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలవంతున మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఒంగోలు నగరంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అగ్రహారం, వెంగముక్కపాలెం వద్ద 430 ఎకరాలను ఎకరాకు రూ.30 లక్షల వంతున భూమిని కొనుగోలు చేసి ఒంగోలు పట్టణంలోని 22 వేల మంది పేదలకు నివేశిత స్థల అర్హత పత్రాలను అందజేశారు అన్నారు. అయితే ఏ ఒక్క లబ్ధిదారునికి పొజిషన్ చూపలేదన్నారు. దీంతో ఒక నిర్మాణం కూడా జరగలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 22,000 మంది అర్హులకు రెండు సెంట్లు చొప్పున నివేశిత స్థలాల పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల వంతున మంజూరు చేయాలని అన్నారు. అనర్హుల పేరుతో లబ్ధిదారుల లిస్టును రద్దు చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమన్నారు. లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. అలాగే గత 20 సంవత్సరాలుగా సరళ దేవి నగర్‌లో, గత 12 సంవత్సరాలుగా కార్మిక నగర్‌లో, గత 18 సంవత్సరాలుగా దత్తాత్రేయ కాలనీలో నివాసం ఉంటున్న పేదలకు వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలన్నారు. అలాగే పేదలు సూచించే ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు చంద్రబాబు నాయుడు కట్టుబడి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంచాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమైందన్నారు. నిత్యవసర వస్తువులు తగ్గించాలన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ రాజ్యాంగ ప్రాథమిక ఆదేశక సూత్రాలలో పొందుపరిచిన ప్రతి ఒక్కరికి ఇల్లు, కూడు, గుడ్డ, ఉపాధి అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మద్యం సేవించేవాడు దోపిడీకి గురి అవుతుంటే, మద్యం అమ్మేవాడు విలాసవతమైన జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. అలాగే ఓటు వేసేవాడు మురికి కోపాలలో కునారిల్లుతుంటే ఓట్లు వేయించుకొని అధికారులకు ఇచ్చిన వ్యక్తి ప్రజలను గాలికి వదిలేస్తున్నారన్నారు. నేటికీ ఎక్కువ భాగం ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలు ఇల్లు లేక సంచార జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్కు సీపీఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె నరసయ్య, ఆర్ రామకృష్ణ, సయ్యద్ మౌలాలి, పి.ప్రభాకర్, యం.విజయ, ఎస్ రావమ్మ, ఆర్.లక్ష్మి,జి పి రామారావు, ఎస్.కె.వై. పెదమస్తాన్, బాల్ రెడ్డి, యస్. డి.సర్దార్, గద్దల రవి, ఒంగోలు నగర సహాయ కార్యదర్శి శ్రీరామశ్రీనివాసరావు, యం.ఏ.సలార్, లక్ష్మయ్య, కైలా అజయ్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు పూర్వవైభవం

మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - పెద్ద దోర్నాల : గత వైసీపీ ప్రభుత్వం నిధులను దారి మళ్లించడంతో రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలన్నీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. నిర్మాణం పూర్తి చేసుకున్న గోకులం షెడ్‌ను మంత్రి ప్రారంభించారు. అదే విధంగా పక్కనే ఉన్న.. అయినముక్కల గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్లకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మొట్ల గ్రామంలో ప్రసిద్ది చెందిన శ్రీ సిద్ది మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో స్వామి వారి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మంత్రి గొట్టిపాటికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం మంత్రి గొట్టిపాటికి.. స్వామివారి శేష వస్త్రాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు :

ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా వివిధ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు అన్న మహాత్మా గాంధీ మాటలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపుతో పాటు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో... గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. సర్పంచ్‌లను వేధించడమే కాకుండా సంబంధిత శాఖ ఉద్యోగులపైనా ఒత్తిడి పెంచారని ఆరోపించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, దోర్నాల మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, బత్తు రమణారెడ్డి, షేక్ మాబు,కొప్పుల వెంకటసుబ్బారెడ్డి,, దేవయ్య యాదవ్, దొడ్డ శేషాద్రి చంటి ఈదర మల్లయ్య కే రాజేంద్ర షేక్ ఇస్మాయిల్, షేక్ నజీర్ భాష, షేక్ మంజూరు భాష షేక్ జిలాని, సోమేపల్లి శేఖర్, వల్లపునేని కాశయ్య పాల్గొన్నారు.

ట్రాక్టరు దొంగతనాన్ని ఛేదించిన కొండపి పోలీసులు

విశాలాంధ్ర-కొండపి : స్థానిక కొండపిలోని కామేపల్లి రోడ్ లో గత కొన్ని రోజుల క్రితం ట్రాక్టర్ ను దొంగలు అపహరించగా కొండపి పోలీసులు కేసు దర్యాప్తు చేసి ఎట్టకేలకు పట్టుకున్నట్లు శుక్రవారం స్టేషన్ ఎస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపిన సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే కొండపి గ్రామంలోని కామేపల్లి రోడ్డులో డిసెంబర్ 1వ తేది రాత్రి సమయంలో కొండపి గ్రామానికి చెందిన గుమ్మల్ల రాంబాబు యొక్క ట్రాక్టర్, ట్రాలీలు దొంగతనం జరిగింది. ఈ మేరకు కొండపి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేశారు. చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామస్తుడు దొంగి లించినాడని సమాచారం అందుకున్నారు. ట్రాక్టర్‌ను దొంగలించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి ట్రాక్టర్ ను మరియు ట్రాలీని స్వాధీనపరుచుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు ముద్దాయిని అరెస్టు చేసి కోర్టుకు పంపించినట్లు ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు.

రోటరీ క్లబ్ ఒకేషనల్ అవార్డులు అందజేత

విశాలాంధ్ర-ఒంగోలు : రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ డిస్ట్రిక్ట్ 315 జీరో ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఒకేషనల్ అవార్డు పేరుతో వివిధ రంగాలలో నిష్ణాతులైన పలువురిని సత్కరించారు. ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగిన ఈ అవార్డు బహుమతి ప్రధానోత్సవానికి డిస్ట్రిక్ గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించటంతోపాటు సమాజంలోవారివారి రంగాలలో నిష్ణాతులైన పలువురిని ఒకేషనల్ అవార్డుతో సత్కరించుకోవటం గర్వంగా ఉందని అన్నారు. ఎంతోమంది వివిధ రంగాల్లో తమ తమ పరిధిలో సేవలు చేస్తూ గుర్తింపుకు నోచుకోని వారిని గుర్తించటమే రోటరీ ఆశయమని అన్నారు. క్విజ్ విద్యాసంస్థల ఫౌండర్ ఛైర్మెన్ నిడమనూరి నాగేశ్వరరావు,ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబు, ఆర్గానిక్ పంటలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నాయుడు మాల్యాద్రి , ప్రకృతి వ్యవసాయ రైతు కటారి సుబ్బారావు, రైతు ఉద్యమ నాయకులు మండవ శ్రీనివాసరావు,పద్య రచయిత గాదంశెట్టి శ్రీనివాసరావు, ఉత్తమ కానిస్టేబుల్ సిగినం వెంకట్రావు, నటులు రచయిత సూదినగుంట వెంకటేశ్వర్లు, యోగ మాస్టర్ ఉడతా ఆంజనేయులు, ఎంతోమంది పేదలకు నిత్యాన్నదానం చేస్తున్న గౌడ పేరు మాధవ తదితరులను అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ రీజనల్ ఛైర్మన్ బండారు లక్ష్మీనారాయణ,కోశాధికారి కోగంటి గోపాలకృష్ణ, క్లబ్ ఒంగోలు సెంట్రల్ డిస్ట్రిక్ట్ 3150 ప్రెసిడెంట్ మాకినేని మురళీకృష్ణ, సెక్రటరీ నర్రా సురేంద్రబాబు, ట్రెజరర్ తాళ్ల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి

విశాలాంధ్ర-కొండపి : మండలంలోని వివిధ గ్రామాల్లో ముక్కోటి ఏకాదశిని శుక్రవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఒకే ఉప్పలపాడు గ్రామంలో విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు గ్రామస్తులు దేవదేవునికి హారతులు ఇచ్చారు అదేవిధంగా గోగినేని వారి పాలెం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సైతం ముక్కోటి ఏకాదశి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ బాలాజీ తోపాటు గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

బాలల హక్కులను పరిరక్షించండి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : బాలల హక్కులను ప్రతి ఒక్కరూ పరిరక్షించాలని ఎంపీడీవో మహాలక్ష్మి సూచించారు. శుక్రవారం ఆమె తన కార్యాలయంలో బంగారుబాల్యం కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా వారి మానసిక, శారిరక సమస్యలతో ఇబ్బంది పడతారన్నారు. అదే విధంగా కౌమారదశలో రక్తహీనతతో బాధపడకుండా చూడాలన్నారు. బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా రూపు మాపాలన్నారు. 0 నుంచి 5 ఏళ్ల లోపు పిల్లలకు విధిగా ఆధార్ కార్డు తీయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ పలుసూచనలు చేశారు ఎంఈవో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల కేంద్రంలోని సత్యంగం సమీపంలో మృతదేహం లభ్యం అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం ఒక బాలుడు బాత్రూంకు వెళ్లేందుకు రాదా స్వామీ సత్సంగం సమీపంలోని చిల్లా చెట్ల వైపు వెళ్ళాడు. అక్కడ ఎదురుగా వున్నా చెట్లలో వున్న మృత దేహాన్ని గమనించి 100 కి సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ అస్సాన్, యస్ ఐ శివబసవరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. చుట్టూ ప్రక్కల వున్నా షాప్‌ల వద్ద మృతదేహం ఆనవాలు చూపిస్తూ చుట్టూ వున్నా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మృతుని వేసుకున్న దుస్తులు నీలి రంగు, ఎర్ర గడులు చొక్కా, నల్ల నిక్కరు వేసుకున్నాడు. గడ్డం, పొడవాటి వెంట్రుకలు కలిగి వున్నాడు. మృతిని ఆనవాలు తెలిసిన బంధువులు స్థానిక పోలీస్ వారిని సంప్రదించాలని సూచించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని వై పాలెం తరలించారు. దీనితో గ్రామ ప్రజలు ఒకసారిగా కవరపడ్డారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించిన కొండపి సీఐ సోమశేఖర్

విశాలాంధ్ర-కొండపి : స్థానిక కొండపి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం విశాలాంధ్ర 2025 క్యాలెండర్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సోమశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ సోమశేఖర్ మాట్లాడారు. విశాలాంధ్ర ప్రజల గొంతుకగా ప్రజా సమస్యల మీద మంచి వార్తలు అందిస్తూ ప్రజల మనసు చూరగొందన్నారు. ప్రజల పక్షపాతిగా విశాలాంధ్ర పత్రిక ద్వారా మరిన్ని సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లారజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రకాశం జిల్లా రజక వృత్తిదారుల సంఘం 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ శుక్రవారం వెలిగండ్ల బస్టాండ్ సెంటర్లో జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్య ఆవిష్కరించి, మాట్లాడుతూ రజక వృత్తిదారులకి గ్రామీణ ప్రాంతాల్లో పనులు తగ్గి పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లిన క్రమంలో అపార్ట్మెంట్ వాచ్మెన్‌గా, ఇంటి పని వారులుగా, ఇస్త్రీదారులుగా, బిల్డింగు కూలీలుగా మారిపోయారని వీరికి న్యాయం జరగాలంటే బీసీ రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని వారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దోబి ఘా ట్ లు, కరెంటు మోటార్లు, చెరువులు, కుంటలు శిథిలావస్థలో ఉండి ఆక్రమణకు గురవుతున్నాయని , వాటిని కాపాడుసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని వెంటనే అలాంటి వారి మీద చర్యలు తీసుకోనీ రజక వృత్తిదారులకు న్యాయం చేయాలని వారు కోరారు. బీసీలకు కార్పొరేషన్ రుణాలు మంజూరు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది సంతోషం, కార్పొరేషన్ రుణాలు యూనిట్లు పెంచి లబ్ధిదారులకు న్యాయం జరగాలంటే కనీసం గ్రామానికి 50దాకా మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారులు కాకర్ల సుందరరావు, రాయల నరసింహారావు, కాకర్ల వెంకటేశ్వర్లు ,బొప్పరాజు కొండయ్య, రాయల మహేష్, బొప్పరాజు చిన కాశయ్య ,కాకర్ల బాలకాశయ్యతదితరులు పాల్గొన్నారు.

గంధం జెండా మహోత్సవంలో 'బూచేపల్లి'

విశాలాంధ్ర-తాళ్లూరు : తూర్పుగంగవరంలో నాగూర్ మీరావలి షరీఫ్ గంధం జెండా మహోత్సవంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముస్లీం మైనార్టీ నాయకులు, వైసీపీ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. మా ఎంపీపీ పోశం మధుసూదన రెడ్డి, కోఆప్షన్ మెంబర్ కరిముల్లా, మాజీ దేవస్థానం ఛైర్మన్ శ్రీనివాస రావు, గుజ్జుల తిరుపతి రెడ్డి, మల్లేశ్వర రెడ్డి, గోపాల్ రెడ్డి, ముస్లీం మైనార్టీ నాయకులు పాల్గొన్నార్న.

ప్రమాదంలో సర్పంచి భర్త మృతి

విశాలాంధ్ర-తాళ్లూరు : తూర్పుగంగవరం సర్పంచి చాట్ల నాగమణి భర్త చాట్ల సుధాకర్ (34) చీమకుర్తి- తూర్పుగంగవరం రోడ్‌లో మోటార్ సైకిల్ ప్రమాదంలో మృతి చెందాడు. ఆయనకు ఇరువురు సంతానం. సుధాకర్ మృత దేహాన్ని టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు సందర్శించి నివాళులు అర్పించారు. ఎంపీపీ తాడికొండ శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షుడు బొమ్మి రెడ్డి ఓబులు రెడ్డి, గ్రామ నాయకులు చందన, ఇతర నాయకులు మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

మారం వెంకారెడ్డికి డాక్టరేట్

విశాలాంధ్ర-చీమకుర్తి: ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్ మారం వెంకారెడ్డి తమిళనాడుకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ (వర్చువల్ ఇన్స్టిట్యూట్) ఆధ్యాత్మిక, సేవా రంగాలకు చేసిన కృషికి గౌరవ డాక్టరేట్ అవార్డును, ప్రశంసా పత్రాన్ని గురువారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హానరి అవార్డ్స్ శర్మని 2025 లో భాగంగా రాజా అన్నామలై ముద్రం చెన్నై ఆడిటోరియంలో పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా మరియు భారత సేవా సమితి ఆధ్వర్యంలో యూనివర్సిటీ అడ్వైజర్ డాక్టర్ కె. వలరామతి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగింది. గ్లోబల్ యూనివర్సిటీ పీస్ వారు మారం వెంకారెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారం వెంకారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పలుసేవా కార్యక్రమాలు చేసే అవకాశాన్ని గ్లోబల్ యూనివర్సిటీ పీస్ అవార్డు ద్వారా ఇంకా బాధ్యతను పెంచారని అన్నారు. యూనివర్సిటీ పాలకవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మారం వెంకారెడ్డికి పలువురు అభినందనలు తెలియజేశారు.

వైకుంఠ ఏకాదశి వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని తిరుమలకొండపై వెలసివున్న అతిపురాతన మహిమాన్విత శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి దేవస్థానంలో వైకుంట ఏకాదశి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తిరుమలనాథస్వామి దేవాలయాన్ని వివిధ రకాల పూలమాలలతో అలంకరించి ఉత్తరద్వార దర్శనం ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం కలిశ ప్రతిష్ట, పంచమృతాభిషేకాలు, పూజలు నిర్వహించి అనంతరం పట్టు వస్త్రాలు, పూలమాలలతో అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనం కల్పించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు మధ్యాహ్నం భోజన వితరణం, సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు పాలుగుళ్ల మోహన్‌రెడ్డి, శివారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు రామ్మూర్తి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న జయంతి జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మార్కాపురం : ఈ నెల 11వ తేదీ ఉదయం 10:30 గంటలకు స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్ లో జరుగు ప్రముఖ స్వతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న 218 జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు దేవేంద్ల శ్రీనివాస్, దేవేంద్ల బాలయ్యలు ప్రజలను పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పూల సుబ్బయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వడ్డే ఓబన్న తుది శ్వాస వరకు దేశ స్వాతంత్రం కోసం రాజీలేని పోరాటాలను కొనసాగించారని వారన్నారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపిన స్వర్గీయ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యంలో సైన్యాధిపతిగా వడ్డే ఓబన్న వీరోచిత పోరాటాలు నిర్వహించి దేశ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయారని వారు కొనియాడారు. ఈ విలేకరుల సమావేశంలో వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకటరత్నం, పల్లపు శ్రీనివాస్, ఓర్సు వెంకటేశ్వర్లు, మక్కెల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం : ఎస్.సి. వి. కె నిలయం అండ్ రీడింగ్ రూమ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రీడింగ్ రూమ్ ఆవరణంలో శుక్రవారం పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. సెక్రెటరీ గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ బాల సుబ్బారావు, ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం ,కోశాధికారి ప్రగళ్లపాటి మల్లికార్జున రావు పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు

ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకున్న భక్తులు

విశాలాంధ్ర-మార్కాపురం : ముక్కోటి ఏకాదశి పర్వదినం వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు వేకువ జామునే పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకున్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం లో, కంభం రోడ్డులో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల దేవస్థానం లలో ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చక్కా మాలకొండ నరసింహ రావు, ప్రధాన కార్యదర్శి ఉటుకూరి రామకృష్ణ ల ఆధ్వర్యంలో భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు. ప్రసిద్ధ లక్ష్మీ చెన్న కేశవ ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లిఖార్జున రావు, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, ఆలయ పాలక మండలి మాజీ అధ్యక్షుడు పెనుగొండ కేశవ రావు తదితర ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే కందుల తో పాటు పలువురు ప్రముఖులను రథ సప్తమి ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాదం, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.శ్రీనివాస రెడ్డి లు స్వాగతం పలికారు.

ఏర్పాట్లు భేష్ : ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు రథసప్తమి ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి విశ్వనాథం ఈవో జి.శ్రీనివాస రెడ్డిల ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. సీఐ పి.సుబ్బారావు ఆధ్వర్యంలో పట్టణ ఎస్ ఐ ఎం.సైదా బాబు, డాక్టర్ ఎం .రాజమోహన్ రావు లు దేవస్థానం చుట్టూ ప్రక్కల గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైసీపీ నుంచి 11మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-మార్కాపురం : నియోజకవర్గ టీడీపీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక శాఖా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి 11 మంది మునిసిపల్ కౌన్సిలర్లు టీడీపీ పార్టీలోకి చేరారు. గురువారం సాయంత్రం స్థానిక సౌజన్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వీరంతా పార్టీలో చేరారు. అలాగే ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మునిసిపల్ ఇన్‌చార్జి మాజీ చైర్మన్ ఎస్‌కె షెక్షావలిలు టీడీపీ పార్టీలో చేరారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కౌన్సిలర్లలో మారంరెడ్డి లత, అంబటిపూడి బాలసుబ్బమ్మ, దొడ్డ భాగ్యలక్ష్మి, బి.హర్షిత, దూదేకుల కరీముల్లా, కె.నగేష్, ఎస్‌కె కరిమూన్, వై నాగ అరుణ, ఎస్‌కె నాసర్‌వలి, ఎస్‌కె షెక్షావలిలు ఉన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి తన అనుచరులతో పట్టణంలోని తూర్పు బజారు నుంచి సౌజన్య ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున ప్రదర్శనగా చేరుకున్నారు. ఆయన అభిమానులు బాణసంచా పెద్ద ఎత్తున పేల్చి గుంటక, కందుల నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభించిన వెంగయ్య

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా భగీరథ వాటర్ ప్లాంట్‌ను మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్‌ను వాడటం వలన కిడ్నీ వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టీడీపీ సీనియర్ నాయకులు యరవ శ్రీనివాసులు, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి ఎంసీ మాలకొండయ్య, సీఎస్‌పురం సర్పంచి శ్రీరాం పద్మావతి, యూనిట్ ఇన్‌ఛార్జి బత్తుల వెంకటాద్రి, టీడీపీ నాయకులు అట్లూరి రామకృష్ణం రాజు, కోనంకి వెంకటకొండయ్య, టీడీపీ యువత అధ్యక్షులు బత్తుల శ్రీనివాసులు, బండారు వెంకటస్వామి, బండారు వెంకటరామయ్య, కనిగిరి మహిళా నాయకురాళ్లు జగన్నాధం లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

విశాలాంధ్ర-చీమకుర్తి : వైకుంఠ ఏకాదశి సందర్భంగా చీమకుర్తి హరిహర క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి శ్రీవారి అమ్మవారికి ఉత్తర ద్వార దర్శనం వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పద్మావతి దంపతులు ఉత్తర ద్వారం వద్ద స్వామివారిని దర్శించుకుని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శిద్దా రాఘవరావు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రకాశం జిల్లా,రాష్ట్ర ప్రజలు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హరిహర క్షేత్రంలో శ్రీ సత్యనారాయణ స్వామికి వ్రతాలను వైభవంగా నిర్వహించారు. గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి విశేష పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకట హరి కుమార అచార్యులు, సుబ్రహ్మణ్య శర్మ హరికృష్ణ శర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

పడిపూజలో బైరెడ్డి, దారపనేని

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భముగా పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పెద్ద పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి, చిమట కార్తీక్ స్వామి పేద మంత్రాలతో అయ్యప్ప స్వామి దేవస్థానం దద్దరిల్లేలా పెద్ద పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. మొట్టమొదటిగా విఘ్నేశ్వర స్వామి పూజతో మొదలుపెట్టి, సుబ్రహ్మణ్యస్వామి, మాళికాపుర మాత, నాగదేవత లకు ఘనంగా వేద పండితుల వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. దేవస్థానం గౌరవ అధ్యక్షులు విశ్వనాధుని సత్యనారాయణ (మణికంఠ స్వామి) పర్యవేక్షణలో దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా పెద్ద పడిపూజ కార్యక్రమం ఆద్యాతం ఏర్పాట్లను పర్యవేక్షించారు. అయ్యప్ప స్వామి దేవస్థానంలో 18 మెట్లకు ప్రతి మెట్టు కు పడిపూజ వెలిగించి స్వామివారి కృపకు బైరెడ్డి, దారపనేని పాత్రులైనారు. పెద్ద పడిపూజ కార్యక్రమాన్ని వీక్షించుటకు అయ్యప్ప స్వాములు భారీ ఎత్తున పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద పడిపూజ అనంతరం అయ్యప్ప స్వాములకు, సివిల్ స్వాములకు బైరెడ్డి జయరామిరెడ్డి ఉదయం అల్పాహారం భిక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా, మన్నం రమణయ్య, ఓబూరి ఏడుకొండలు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి

విశాలాంధ్ర - యద్దనపూడి : ముక్కోటి ఏకాదశి పర్వదినంను భక్తులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. యద్దనపూడిలో వేణుగోపాల్ స్వామి ఆలయం,గన్నవరంలో శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానం,అర్చకులు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో,పూనూరులో వేణు గోపాల్ స్వామి ఆలయంలో,అర్చకులు భావనా చార్యులు ఆధ్వర్యంలో చింతపల్లిపాడు, నారాయణ శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గన్నవరంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూలతో అలంకరణ ప్రత్యేక పూజ అభిషేకాలు నిర్వహించారు. భక్తులు వేకువజాము 4 గంటల నుండి స్వామివారినీ దర్శించుకుని తీర్థ ప్రసాదం స్వీకరించారు. గత సంవత్సరం,ఈ సంవత్సరం దేవరపల్లి సాంబశివరావు దంపతులు, వీరి కుమారుడు మురళి,వారి స్వగ్రామమైన గన్నవరం ఆలయంలో స్వామి వారి విగ్రహాలకు చామంతి

గులాబీ వివిధ రకాల పూలతో దండలను సుమారు 20 వేల రూపాయల అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

అద్దంకిలో...

విశాలాంధ్ర - అద్దంకి : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని పలు వైష్ణవ ఆలయాల్లో స్వామివారిని

దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. పట్టణంలోని కాకానిపాలెంలో ఉన్న రంగనాయక స్వామి ఆలయానికి వేకువజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్తర ద్వారా దర్శనం ద్వారా రంగనాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పోలీసులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-పర్చూరు: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పర్చూరు ప్రాజెక్టు పరిధిలోని అన్నంభొట్ల వారిపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. చిన్నారులకు భోగిపళ్ళు, భోగిమంటలు, కోలాట ప్రదర్శన, ముగ్గులు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో జి.సుభద్ర, సూప ర్వైజర్ ఎం. అన్నపూర్ణ, కార్యకర్తలు జి.పుష్పలత, కె.రమాదేవి, ఆయాలు, తల్లులు, గ్రామస్థులు ఉన్నారు.

స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని చెరుకూరులో వేంచేసియున్న శ్రీత్రివిక్రమ, అగస్తేశ్వర స్వామివారి దేవస్థానంనందు శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జరిగిన స్వామివారి ఉత్తర ద్వార దర్శనంకు భక్తులు పోటెత్తారు. స్వామివార్ల గ్రామోత్సవం గ్రామంలోని ప్రధాన వీధులలో అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. భక్తులకు అసౌకర్యము కలుగకుండ ఏర్పాట్లును ఆలయ కార్యనిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య చేశారు.

వైభవంగా స్వామివార్ల నగరోత్సవం

విశాలాంధ్ర-పర్చూరు:పర్చూరులో వేంచేసియున్న శ్రీవేణుగోపాల స్వామి, భీమేశ్వరస్వామి వార్లను సింహ వాహనాలపై శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరోత్సవం వైభవంగా జరిగింది. స్వామివారి ఆలయం నుండి మహిళా భక్తులు 108 కలశాలతో పాలొంగనటం విశేషం. అద్దంకి నాంచారమ్మ అమ్మవారి భక్త సమాజంచే రామ నామ, అర్ధ ఏకాహం భక్తులను పరవశింపచేసింది. స్వామివారి పూజలో పాల్గొన్న భక్తులు తీర్థప్రసాదములు స్వీకరించారు. భక్తులకు అసౌకర్యము కలుగకుండ ఆలయ నిర్వహణ అధికారి దామా నాగేశ్వరరావు, చైర్మన్ రావువారి వెంకట శివప్రసాద్ ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కొల్లా శివరామప్రసాద్, కృష్ణంశెట్టి జగదీష్, బోగాది రవి, భక్తులు పాల్గొన్నారు.

అష్టలక్ష్మీ ఆలయంలో అభిషేకాలు

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరులో వేంచేసియున్న శ్రీవెంకటేశ్వరస్వామి, అష్టలక్ష్మీ ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశిని సందర్భంగా అభిషేకాలు వైభవంగా జరిగాయి. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం నుండి 108 కలశాలతో మహిళా భక్తులు నీటిని తీసుకుని ర్యాలీగా బయలుదేరి అష్టలక్ష్మీ ఆలయాన్ని చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించారు. కోటా శ్రీనివాసరావు, వీరాంజనేయులు, నాగమణి, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరులో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి సమేత అష్టలక్ష్మి దేవాలయం నిర్మాణ కొరకు వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాన దేవాలయానికి రూ.1,00,116 వేముల వెంకటేశ్వర్లు విజయలక్ష్మి దంపతుల కుమారులు ఆదిశేష, శ్రీనివాసరావు,వీర స్వామి,మార్టూరు డిప్యూటీ తహశీల్దార్ నాగలక్ష్మీ ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులకు చెక్కును అందించారు.

పార్సిల్ గోడౌన్లలో తనిఖీలు

విశాలాంధ్ర - అద్దంకి : పట్టణంలోని పలు ప్రాంతాలలో ఉన్న పార్సిల్ గోడౌన్లలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేపట్టారు.రవాణా అవుతున్న పార్సిల్లలో నిషేధిత మత్తు పదార్థాలు ఉన్నాయేమో అను కోణంలో తనిఖీలు చేపడుతున్నామని,తనిఖీల్లో ఎటువంటి నిషేధిత వస్తువులు లభించలేదని అద్దంకి ఎక్సైజ్ భవాని తెలిపారు.

పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సెక్రటరీలతో ఎంపీడీవో పి.లక్ష్మి నారాయణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో చేయవలసిన పనుల గురించి చర్చించారు. ఈవోపిఆర్ డిఆర్డి పిటివి కృష్ణ ఆధ్వర్యంలో పంచాయతీలకు సంబంధించిన రిపోర్ట్స్ ముఖ్యంగా శానిటేషన్‌కి సంబంధించిన స్టాక్ వివరాలు,పిఆర్‌వన్ యాప్ లో నమోదు, డైలీ ఆక్టివిటీస్,శానిటేషన్ సిబ్బంది వివరాలు ఎస్‌డబ్ల్యూ పిసి షెడ్,పొగ్రెస్ షెడ్ వివరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కత్తెర పురుగు పట్ల అప్రమత్తం

విశాలాంధ్ర - అద్దంకి : మొక్కజొన్నలో కత్తెర పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కృషి విజ్ఞాన కేంద్రం దర్శి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.రమేష్ బాబు అన్నారు. శుక్రవారం చిన్న కొత్తపల్లి,కొత్త రెడ్డిపాలెం,సింగరకొండపాలెం గ్రామాల్లో మొక్కజొన్న పంటను పరిశీలించి కత్తెర పురుగు నివారణ కొరకు క్లోరో ఫైరీఫాస్ 50శాతం ఈసీ 500 ఎంఎల్ ఎకరాకు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. భాస్వరం లోపం ఉన్న మొక్కలు వంకాయ రంగులు కనిపిస్తాయని,వాతావరణం ఉన్నప్పుడు ఈ లోపం కనిపిస్తున్నదని తెలిపారు. డిఆర్‌సి వ్యవసాయ సహాయ సంచాలకులు రత్నకుమారి,అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు ధనరాజ్,వ్యవసాయ అధికారి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

విజయవాడ నుంచి గూడూరుకు

4వ రైల్వేలైన్ మంజూరు

బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల : విజయవాడ నుంచి గూడూరు వరకు నాల్గో రైల్వే లైన్ మంజూరు అయ్యిందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ వెల్లడించారు. రేపల్లె నుంచి బాపట్ల వరకు కొత్తగా రైల్వే లైన్ మంజూరు చేస్తూ కేంద్ర రైల్వేశాఖ మంత్రి ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటించారు. ప్రస్తుతం రైల్వే మూడవలైన నిర్మాణం జరుగుతుండగా నాల్గో రైల్వే లైన్ నిర్మించాలని నాలుగు సార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి విన్నవించగా మంజూరు చేసినట్లు తెలిపారు. తెనాలి-రేపల్లె రైల్వే మార్గంలో రెండవ రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర మంత్రి ఉత్తర్వులు మంజూరు చేశారన్నారు.వేమూరు నియోజకవర్గ ప్రజల కోసం డెల్టా ఎక్స్ ప్రెస్ నిలపడానికి కేంద్రం అనుమతులు ఇచ్చిందన్నారు.గుంటూరు-నిజాంపట్నం వరకు నాలుగు రహదారుల గ్రీన్ ఫీల్డ్ మంజూరు అయ్యిందన్నారు. మచిలీపట్నం నుండి ఒంగోలు వరకు ఉన్న 216 జాతీయ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరింప చేయడానికి కేంద్రం అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ సమావేశంలోకలెక్టర్ జె.వెంకట మురళి,జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి మంత్రి 'అనగాని' కృషి

విశాలాంధ్ర - మార్టూరు : ప్రజాసేవ లక్ష్యంగా,పేదల అభ్యున్నతికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అనునిత్యం కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం రేపల్లె ఎమ్మెల్యే అనగాని క్యాంపు కార్యాలయంలో మంత్రి జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే ఏలూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రి అనగానికి తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో అనగాని మంత్రిగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సంచలన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు,హోంమంత్రి వంగలపూడి అనిత, విద్యుత్ శాఖ గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు నరేంద్ర వర్మ,ఉగ్ర నరసింహారెడ్డి,నక్కా ఆనంద్ బాబు,అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

కారు ఢీకొని ద్విచక్రదారుడు మృతి

విశాలాంధ్ర - కొరిశపాడు : అలవలపాడు హైవేపై ఒంగోలు నుండి గుంటూరు వైపు వెళుతున్న టిఎస్ 85డి 3421 నెంబర్ గల కారు అలవలపాడు గ్రామానికి చెందిన వజ్జా సుబ్బయ్య(59) ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా వేగంగా వచ్చిన కారు ఢీ కొట్టింది.తన కుమారుడు అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. అద్దంకి ఆసుపత్రి సమాచారం మేరకు మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మార్మోగిన హరి నామస్మరణం

విశాలాంధ్ర - బల్లికురవ : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బల్లికురవ, సంతమాగులూరు మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వేకువజామున నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు.పలు దేవాలయాలలో ఉత్తరద్వారం నుంచి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు ఆధ్వర్యంలో శ్రీవారికి చక్రస్నానాలు అభిషేకాలు,సుప్రభాత సేవ చేసి, పట్టువస్త్రాలు, పూలమాలలతో విశేషంగా అలంకరించారు.దేవాలయాలని పచ్చిపూలతో, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు.హరేరామ హరేకృష్ణ స్మరణతో ఏకనామ కీర్తనలను ప్రత్యేక భజనా బృందాల వారు ఆలపించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి - ఎస్సై మొహమ్మద్ రఫీ

విశాలాంధ్ర - కొరిశపాడు : సంక్రాంతి పండుగకు ఊరు వెళ్లేవారు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరాలని మేదరమెట్ల ఎస్సై మొహమ్మద్ రఫీ తెలిపారు.ద్విచక్ర వాహనంపై కుటుంబంతో వెళ్లేటప్పుడు నిబంధనలు తెలుసుకొని ఉండాలని,ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదని పోలీస్ వారు తగు జాగ్రత్తలతో కూడిన హెచ్చరికలు చేశారు.

మంత్రి అనగానికి ఎమ్మెల్యే వేగేశన శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన పురస్కరించుకొని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి అనగాని ప్రజాసేవకుడుగా గుర్తింపు పొందారని ప్రజల కోసం నిరంతరం పనిచేసే నేతగా పేరు గడించారన్నారు.ముమ్ముందు మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

ప్రత్యేక పూజలో మహేంద్రనాథ్

విశాలాంధ్ర - వేటపాలెం : వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా వేటపాలెంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే మద్దులూరు మాల కొండయ్య తనయుడు చీరాల నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర దేవస్థాన ప్రెసిడెంట్ పొగడ దండ సుబ్బారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు దోగుపర్తి బాలకృష్ణ,పొగడ దండ వెంకటేశ్వర్లు,నాగు,వెంకటేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మండలంలోని దేవాలయాలు ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నాయి. విద్యుత్ దీపాలతో దేవాలయాలను నిర్వాహకులు అలంకరించారు. తెల్లవారు జాము నుండే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. స్థానిక రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానంలో,భూనీలా సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలపకుండా విస్తృతంగా ఏర్పాటు చేశారు. భక్తులకు పూజారులు తీర్థప్రసాదాలు అందించారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - బల్లికురవ : అర్హులైన నిరుపేదలందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి అద్దంకి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం సంతమాగులూరు మండలం తహసీల్దార్ కార్యాలయం వద్ద వివిధ సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలలో అర్హులైన నిరుపేదలకు గ్రామాలలో మూడు సెంట్లు,పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని తక్షణమే హామీని అమలు చేయాలన్నారు.అర్హులైన వారిని గుర్తించి ఇంటి నిర్మాణానికి ప్రస్తుత పరిస్థితుల్లో ఇటుక,ఇసుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా ఐదు లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంటి నిర్మాణ బకాయిలు తక్షణమే మంజూరు చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇంటి స్థలాలు పట్టణాల్లో,గ్రామాల్లో నివాస యోగ్యంగా ఉండే విధంగా స్థలాలు మంజూరు చేయాలన్నారు. సంతమాగులూరు మండల సీపీఐ కార్యదర్శి ఖాదర్ బాషా మాట్లాడుతూ పలు గ్రామాల్లో ప్రజలు వివిధ సమస్యలతో బాధపడుతున్నారని తక్షణమే అధికారులు చొరవచూపి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.ప్రధానంగా వ్యవసాయ కార్మికులకు నిధులు తక్షణమే మంజూరు చేయాలన్నారు. మక్కిన వారిపాలెం అగ్రహారం భూములకు పట్టాదారు పాసుపుస్తకాల మంజూరు చేసి రైతులకు భూమిపై హక్కు కల్పించాలన్నారు.అనంతరం తహశీల్దార్ రవిబాబుకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేకల రమణయ్య,శంషుంది మహమ్మద్, నక్కా మాలేశ్వరి, సుబ్బమ్మ, పద్మ,రషీదా,మాసాబి పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి 'అనగాని' జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలను శుక్రవారం నిజాంపట్నంలో జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును టీడీపీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నర్రా సుబ్బయ్య దంపతులు కట్ చేసి మంత్రి అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నర్రా సుబ్బయ్య నిజాంపట్నం నుంచి డీజే పాటలతో భారీ బైక్ ర్యాలీగా రేపల్లెకు తరలి వెళ్లి మంత్రి అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ నక్కల పోలిరాజు,టీడీపీ నాయకులు కొల్లూరి హనుమంతరావు,వచ్చపట్ల గంగరాజు,కొనికి వెంకట్రావు, నర్రా సునీల్, ఖాదర్ బాబు,దిండి మాజీ సర్పంచ్ యేమినేని బుల్లిబాబు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెంలో....

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు శుక్రవారం రేపల్లెలో చందోలు టీడీపీ నాయకులు నిజాం,మీరా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బాపట్లలో...

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్‌కు ప్రముఖ పారిశ్రామికవేత్త గుండ్రెడ్డి శివ భారీ గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సాంబయ్య,మణికంఠ, అయ్యప్పరెడ్డి,చింత కిషోర్, శ్రీను,నాగయ్య,గుండ్రెడ్డి శివ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్కె ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర - నిజాంపట్నం : రెవెన్యూ,స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలను శుక్రవారం నిజాంపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకులు,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును టీడీపీ కార్యకర్తలు,అభిమానుల సమక్షంలో బొమ్మిడి రామకృష్ణ కట్ చేసి మంత్రి అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో బొమ్మిడి రామకృష్ణ నిజాంపట్నం నుంచి భారీ బైక్ ర్యాలీగా రేపల్లెకు తరలి వెళ్లి మంత్రి అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కోడిపందేలు,జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు

- సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : కోడిపందేలు, పేకాట,మట్కా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి సంక్రాంతి సెలవుల దృష్ట్యా జూద క్రీడలను కట్టడి చేసేందుకు జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడిపందేలు నిర్వహించినా, స్థలాలు,భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని ఇంటికి తాళం వేసి స్వగ్రామాలకు, విహార యాత్రలకు, తీర్థయాత్రలకు ఇతర ప్రాంతాలకు వెళ్లదలచిన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం తెలపాలని ఎస్పీ సూచించారు. సమాచారం అందించిన వారి గృహాలపై నిరంతర పోలీస్ నిఘా ఉంచడంతో పాటు ఆ ప్రాంతంలో పోలీస్ గస్తీ పెంచడం జరుగుతుందన్నారు.గస్తీ విధులలో ఉన్న పోలీస్ సిబ్బంది తరచు ఆ గృహాన్ని సందర్శించడం జరుగుతుందన్నారు.ఇంటిలో బంగారం,వెండి ఆభరణాలు ఇతర విలువైన వస్తువులు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో,లేదా ఇతర సురక్షితమైన ప్రదేశాలలో భద్రపరుచుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకి (లేదా) డయల్ 112కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు ప్రజల సహకారం తోడైతే మెరుగైన సేవలను అందించగలుగుతామని ఎస్పీ తెలిపారు.

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల : పేదరికంపై పోరాటం చేయడం, పేదరిక కుటుంబాలకు ఆర్థికాభివృద్ధి కల్పించడమే జిల్లా యంత్రాంగానికి ఉన్న ముఖ్య లక్ష్యమని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో దిశ(జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ సమావేశం) చైర్మన్ పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. 15 శాఖలలో కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అమలవుతున్న 44 పథకాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. స్వర్ణాంధ్రప్రదేశ్-2047 డాక్యుమెంటరీని పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, కలెక్టర్ జె.వెంకట మురళి కలిసి జిల్లాలో విడుదల చేశారు. పేద కుటుంబాలు పేదరికం నుంచి బయటికి రావడం, సంతోషంగా జీవించే అవకాశాలు కల్పించడమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశమన్నారు. రానున్న ఐదేళ్ల లో బాపట్ల జిల్లా నుంచి ఒక లక్ష మంది యువతీ,యువకులతో సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యతగా వివరించారు. ప్రజలకు మెరుగైన వైద్యం, సురక్షితమైన తాగునీరు సరఫరా,పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని అధికారులకు ఆయన మార్గనిర్దేశం చేశారు. బాపట్ల జిల్లాలో పేదరికాన్ని ఎలా నిర్మూలించాలో,దారిద్ర్య రేఖ దిగువున ఉన్న కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకు రావాలనే అంశంపై అధికారులకు సమగ్ర ప్రణాళిక ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో 67 పథకాలు నడుస్తుంటే 44 పథకాల వివరాలనే ఇవ్వడంపై అధికారులను ప్రశ్నించారు. బాపట్లలోని ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా సురక్షితమైన తాగునీరు సరఫరా చేయడానికి జలజీవన్ మిషన్ కింద కేంద్రం నిధులను వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,ప్రకాశం జిల్లా జెడ్పీ సీఈవో చిరంజీవి,గుంటూరు జెడ్పీ సీఈవో జ్యోతిబసు,రేపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగమ్మ,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కదిరి బ్రదర్స్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : నెల్లూరు జిల్లా వరికుంటపాడు గ్రామంలో శ్రీ.వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం కదిరి బాబురావు విద్యాసంస్థల ఛైర్మన్ కె.వి .ప్రకాష్ రావు దంపతులు మరియు సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు కెవి ప్రకాష్‌రావు కి కదిరి పార్థసారథికి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి శ్రీదేవి, కదిరి రాణి,కదిరి భువనేష్, కదిరి వేదశ్రీ,కదిరి వసంత,కదిరి కుసుమ,గుత్తి రాజా,పట్నం తిరుపతయ్య, గుడి స్థాపికుడు సూర్యనారాయణ, కె వి నరసయ్య లక్ష్మమ్మ ఫ్లస్ కళాశాల చైర్మన్ ఇరగని చలపతి రావు,తదితరులు పాల్గొన్నారు.

విద్వాన్ విద్యా సంస్థల్లో సంక్రాంతి ముందస్తు వేడుకలు

విశాలాంధ్ర-రాచర్ల : మండల కేంద్రంలోని స్థానిక విద్వాన్ విద్యా సంస్థలు నందు చైర్మన్ గోపావరపు పాండు రంగారెడ్డి, ప్రిన్సిపాల్ అంజలిల ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. మొదటి బహుమతి వరలక్ష్మి, రెండొవ బాహుమతి ప్రవల్లిక, మూడో బహుమతి తరుణి రావు, గెలుపొందారు వీరికి విద్వాన్ విద్య సంస్థలు చైర్మన్ పాండురంగారెడ్డి, బహుమతులు ప్రధానం చేశారు. సంక్రాంతి పండుగ విశిష్టత తెలుపుతూ ఏర్పాటు చేసిన కోలాటం ఎంత గానో అందరిని మంత్రముగ్దులను చేసాయి. విద్యార్థులందరూ తెలుగు సంప్రదాయం దుస్తులలో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్వాన్ విద్యా సంస్థలు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాల ట్యాంకర్ బోల్తా

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేంపాడు వద్ద దర్శి అద్దంకి ప్రధాన రహదారిలో పాల ట్యాంకర్ బోల్తా పడడంతో మూడు లక్షల మేర ఆస్తి నష్టం జరిగింది. ఈ సంఘటన శుక్రవారం ఉదయం తెల్లవారుజామున బుజ్జి చెరువుల వద్ద చోటు చేసుకుంది. కనిగిరి నుండి గుంటూరు వైపు వెళుతున్న వల్లమూడి సంఘం డైరీ కి చెందిన పాల ట్యాంకర్ గుంటూరు వెళుతుండగా మార్గమధ్యలో ప్రమాదం చోటుచేసుకుంది. వేంపాడు గ్రామం ఘాట గానే ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని క్రాస్ చేయబోయి అదుపు తప్పి కాలువలో బోల్తా పడింది. ప్రమాదవశాత్తు ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

పుష్పాలంకరణ వేడుకల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : కనిగిర,కంకణం పాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బాల నాసారయ్య తమ్ముడు టీడీపీ కార్యకర్త కారుమంచి నాశర్ వలి కుమార్తె పుష్పలంకరణ వేడుకలో పాల్గొన్న కనిగిరి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, మండల టీడీపీ చోడవరం మాజీ సర్పంచ్ సానా జయపాల్ రెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు బొప్పా రాజు లక్ష్మీ నారాయణ, మరవగుంట్ల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాయకులు కామిరెడ్డి వెంకటేశ్వర్లు, ఐటీడీపీ నల్లబోతుల నాగరాజులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని ఎరువులు పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎరువుల దుకాణాల డీలర్లు అధిక ధరలు వసూలు చేస్తే దుకాణదారుని లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. మండలంలోని కామాక్షి వెంకటరమణ ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణాల్లోని రికార్డులు, ఇన్వాయిస్ బిల్లు పుస్తకాలు పరిశీలించారు. ఈపాస్ మిషన్లో ఉన్న నిల్వలకి గొడౌన్లో ఉన్న నిల్వలకి వ్యత్యాసాలు లేకుండా ఎప్పటికప్పుడు రికార్డుల్లో సమాచారం తాజాపర్చుకోవాలని సూచించారు. అవక తవకలకు పాల్పడిన డీలర్లపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

శివునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలం లోని మోట్ల మల్లికార్జున పురం వద్ద రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్, మరియు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తు కుల అశోక్ రెడ్డి, ఎర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబులు, మరియు మండల టిడిపి నాయకులు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు చెంచు గిరిజనుల లతో ముఖాముఖి సందర్భంగా విచ్చేసిన తొలి ఏకాదశి పండుగ పురస్కరించుకొని ఆలయ పూజారి అశ్విని కుమార్ వేదమంత్రాల మధ్య శివుడికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల టిడిపి నాయకులు, మండల కన్వీనర్ ఎరువ మల్లికార్జున రెడ్డి , బట్టు రమణారెడ్డి, పట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, గుంట క సుబ్బారాయుడు, ఇరకశాని దేవయ్య యాదవ్, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని నిరసన

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం దగ్గర 2023 డిసెంబర్ 26 నుండి 2024 జనవరి 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులు సమ్మె విరమింప చేసేందుకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తో చేసుకున్న సమ్మె ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం దగ్గర ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం మురళి జి నాగయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 17 రోజులు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడంతో ప్రభుత్వం అనేక డిమాండ్లపై ఒప్పందం చేసుకొని నేటికీ ఆ డిమాండ్లు అమలు కోసం జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు గిద్దల నగర పంచాయతీ కార్యాలయం దగ్గర నిరసన తెలియజేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. సిఐటియు నాయకులు ఆవులయ్య మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి పాపయ్య కే బాలయ్య డి వెంకటయ్య సుబ్బమ్మ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుపై పోలీసుల దాడి

విశాలాంధ్ర-కంభం : కంభం సర్కిల్ పరిధిలోని అర్ధవీడు మండలంలోని కాకర్ల గ్రామంలో గ్రామంలో శుక్రవారం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి వారి సిబ్బందితో కలిసి బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుబ్బారెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 23 క్వార్టర్ సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇనిస్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా సమాచారం అందించాలని కోరారు.

భ్రమరాంబ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన దోర్నాలలోని బట్టు విద్యా సంస్థల ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎరిక్షన్ బాబు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థ యాజమాన్యం, బట్టు సుధాకర్ రెడ్డి, బట్టు రమణారెడ్డి, కళాశాలసిబ్బంది, మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, టిడిపి నాయకులు షేక్. మాబు,పఠాన్ ఖాన్, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, దొడ్డ శేషాద్రి చంటి ఈదుర మల్లయ్య, ఇడొకసాని దేవయ్య యాదవ్, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, సోమపల్లి శేఖర్, కే రాజేంద్ర, జనసేన మండలనాయకుడు కే మురళి,పెద్దారవీడు మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాస్ రెడ్డి,టీడీపీ కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను కొనసాగిస్తూ ముందుకెళుతున్న పత్రిక విశాలాంధ్ర అని ఎస్ ఐ వై నాగరాజు కొనియాడారు. 2025 వ సంవత్సర విశాలాంధ్ర క్యాలెండర్ ను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పత్రిక పోటీ ప్రపంచంలో ఇతర పత్రికలకు దీటుగా విశాలాంధ్ర పాఠకులకు అనుగుణంగా వార్తను అందిస్తూ అన్ని వర్గాల ప్రశంసలు పొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బి వెంకటేశ్వరరావు, ఎన్ మరియు బాబు, బి ప్రేమ్ నిధి, ఎస్కే హుస్సేన్, టి లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌బాబుకు బిట్రగుంట కృతజ్ఞతలు

విశాలాంధ్ర - వేమూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శిగా నూతనంగా నియమితులైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిట్రగుంట సత్యనారాయణ శుక్రవారం వేమూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలో తనకు ప్రాధాన్యతనిచ్చి పదవి అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తన పట్ల ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తనకు పదవి రావటం పట్ల అభినందనలు తెలిపిన పార్టీ శ్రేణులకు బిట్రగుంట కృతజ్ఞతలు తెలియజేశారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విశాలాంధ్ర దినపత్రిక 73 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ కార్మిక,కర్షక రైతు పక్షపాతిగా ఉద్యోగులకు అండగా పనిచేస్తున్న విశాలాంధ్ర దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలండర్‌ను గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 73 సంవత్సరాలుగా విశాలాంధ్ర దినపత్రిక ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలకు,సహకారాలు అందిస్తూ రైతులకు పక్షపాతిగా,ప్రజల సమస్యలకు అండగా నిలిచిన పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అన్నారు.ప్రజలు సమస్యలకు వెన్ను దన్నుగా నిలిచి,నేటికీ సేవా కార్యక్రమాలకు ముందుండి నిలిచిన ఏకైక దినపత్రిక విశాలాంధ్ర దినపత్రిక అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జనసేనా పార్టీ సినియర్ నాయకులు కారుమూరి అంజనేశ్, కర్లపాలెం మండలం జనసేనపార్టీ అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ,బాపట్ల మండలం జనసేన పార్టీ అధ్యక్షులు దాసరి యేసుబాబు,అంకిరెడ్డి అనుష్‌కుమార్,తిరుమలశెట్టి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

డార్మెటరీ హాల్ ప్రారంభం

విశాలాంధ్ర - అద్దంకి : సింగరకొండపై వేంచేసి యున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద నూతనంగా నిర్మించిన కంభంపాటి వెంకటేష్ డార్మెటరీ హాల్‌ను ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ప్రారంభించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్.కోటిరెడ్డి,భవన నిర్మాణ దాతలు కంభంపాటి శ్రీనివాసరావు,ధర్మపత్ని నాగజ్యోతి,కుమార్తె తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కొల్లూరు : విద్యుత్తు సబ్‌స్టేషన్‌ల మరమ్మత్తులలో భాగంగా విద్యుత్తు సరఫరాకు శనివారం అంతరాయం వాటిల్లనున్నట్లు కొల్లూరు ట్రాన్స్‌కో ఏఈ కె. సుధాకర్‌బాబు శుక్రవారం తెలిపారు. కొల్లూరు మండల పరిధిలోని ఈపూరులంక సబ్‌స్టేషన్ పరిధిలోని సుగ్గునలంక, చిలుమూరులంక, అన్నవరపులంక, కనిగిరిలంక గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, కొల్లూరు సబ్‌స్టేషన్ పరిధిలోని కొల్లూరు, క్రాప, బొద్దులూరుపాడు, రావికంపాడు, చినపులివర్రు, దోనేపూడి గ్రామాల పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయాన్ని గ్రహించి వినియోగదారులు సహకరించాలని ఈసందర్భంగా ఆయన కోరారు.

పోరాటానికి ఆరంభం

- ఎన్నికల హామీలు నెరవేర్చండి
- నివేశన స్థలాలు మంజూరు చేయండి
- 75 ఏళ్ళ స్వాతంత్ర దేశంలో నీడ కోసం పోరాడుతున్న పేద ప్రజలు

విశాలాంధ్ర - చీరాల : ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి వస్తే పేదలకు ఇంటి నిర్మాణానికి పల్లెల్లో మూడు సెంట్లు,పట్టణంలో రెండు సెంట్లు ఇస్తానని ఇచ్చిన హామీని తక్షణమే కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని,ప్రజల పక్షాన పోరాటానికి ఇది ఆరంభం మాత్రమేనని సీపీఐ బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్ అన్నారు.శుక్రవారం చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద నుంచి అర్హులైన పేదలతో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు నివేశన స్థలాలు మంజూరు చెయ్యాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్,మేడ వెంకట్రావులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతున్న ప్రభుత్వ పెద్దలు పేదలకు నివేశన స్థలాలు మంజూరు చెయ్యడంలో ఎందుకు వెనకాడుతున్నారని స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని ఏళ్లలో గూడూ కోసం నేటికీ పేద ప్రజలు రోడ్లపైకి వస్తుంటే పాలకులు చోద్యం చూస్తున్నారన్నారు.ప్రభుత్వం ఇళ్ళు లేని నిజమైన పేదలను గుర్తించి ఇంటి నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలన్నారు. ఇప్పటికే షుమారు 600 మంది పేదలు చీరాల మండల పరిధిలోని ఆయా సచివాలయల వద్ద ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారని తహసీల్దారు గోపి కృష్ణ సైతం నిరుపయోగంగా ఉన్న వాడరేవు గ్రామ పంచాయతీలోని సింధు కాలననీని సైతం పరిశీలించారు.కానీ పేదలకు నేటికీ న్యాయం చేయలేదన్నారు.

ప్రభుత్వం చొరవ తీసుకుని పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని లేదంటే పేదల పక్షాన నివేశన స్థలాల కోసం ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయిలో ఉధృతం చేస్తామన్నారు. అనంతరం చీరాల డిప్యూటీ తహసీల్దారు దేవతోటి అర్జున్ కు పేదలు నివేశన స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు.డిప్యూటీ తహశీల్దారు అర్జున్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

☞ ఇప్పటికే భారత కమ్యునిస్టు పార్టీ పిలుపుతో 668 మంది పేదలు బయటకు వచ్చారని అధికారులు తక్షణమే పేదలకు స్థలం కేటాయించాలని లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిరుమల ప్రకాష్ తెలిపారు.

☞ గత పది ఏళ్లుగా ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ అధికారుల చుట్టూ తిరుగుతున్నామని ఎన్ని సార్లు స్థలం కోసం అప్లై చేసిన నేటికీ స్థలం కేటాయింపు జరగలేదని, సొంత ఇంటి కల కలగానే మిగిలి పోతుందని, కూటమి ప్రభుత్వం లోనైన స్థలం కేటాయించాలని కోరుతున్నానని భవాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చీరాల ఏరియా కార్యదర్శి చిరుమల ప్రకాష్,ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు అచ్యుతుని బాబూరావు,ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి బాసి పైడయ్య,సీపీఐ చీరాల మండల కార్యదర్శి సైకం రాజశేఖర్, చీరాల పట్టణ కార్యదర్శి కోల వీరాంజనేయులు,చీరాల శాఖ కార్యదర్శి దుర్గ ప్రసాద్, సీపీఐ సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ, పున్నరావు తదితరులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి

విశాలాంధ్ర - వేమూరు : మండల పరిధి గ్రామాల్లో విష్ణు ఆలయాలలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.జంపని చెన్నకేశవాలయంలో తెల్లవారుజామున సుప్రభాత సేవ అనంతరం ధనుర్మాస వ్రత పూజలో భాగంగా స్వామివారికి గోదా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి తిరుప్పావై గోష్టి నిర్వహించారు. అనంతరం శ్రీభూసైత శ్రీచెన్నకేశవ స్వామి వారి పల్లకి ఉత్సవం జరిపి ఉత్తర ద్వారం వద్ద గోపూజ జరిపి విశేషించి ద్వార పూజ నిర్వహించిన అనంతరం శ్రీభూసహిత శ్రీచెన్నకేశవ స్వామి వారు గరుత్మంతు వాహనంపై ప్రతిష్టుడై భక్తులకు ఉత్తర ద్వారం నుండి దర్శనం ఇచ్చారు. ఫలప్రదమైన దక్షిణావర్త శంఖం ద్వారా భక్తులకు గోక్షిరాన్ని తీర్థంగా వినియోగించారు. తిరుమల తిరుపతి దేవస్థానముల దాస సాహిత్య ప్రాజెక్ట్ భజన సమాజాల వారు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ గోవింద నామస్మరణ చేశారు.కోనేరు శివాజీ,పన్నీరు వేణుగోపాల్, పెరుమాళ్ళ వెంకటసుబ్బయ్య,పెరుమాళ్ళ రామయ్యల దంపతులు ఉత్సవ కార్యక్రమానికి ప్రధాన దాతలుగా వ్యవహరించారు,దూర ప్రాంతాల నుండి భక్తులు పాల్గొన్నారు. వేమూరు,చావలి,చదలవాడ, పెరవలి,అబ్బిన గూడవల్లి గ్రామాల్లోని విష్ణు ఆలయాలలో వార్షిక ముక్కోటి ఏకాదశి ఉత్సవాన్ని నిర్వహించి గ్రామోత్సవాలు జరిపారు.

చీరాలలో....

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని అన్ని దేవాలయాలలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.వేకువజామునే ప్రతి దేవాలయంలోనూ ఉత్తర ద్వారంలో స్వామి వార్లను దర్శించు కోవడానికి భక్తులు బారులు తీరారు. చీరాలలోని ప్రముఖ దేవాలయాలైన నల్లగాంధీ బొమ్మ వద్ద ఉన్న శివాలయం,పేరాల శివాలయం,పాండురంగ స్వామి దేవాలయం,వేణుగోపాల స్వామి దేవాలయం, మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం,శ్రీ వేంకటేశ్వర దేవాలయం,వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం,పాపరాజుతోట సాయిబాబా మందిరం,వీరరాఘవ స్వామి దేవస్థానం తదితర ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు, మహిళలు పోటెత్తారు. అనంతరం పట్టణ పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - మార్టూరు : హెల్పింగ్ హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కిడ్నీలు పాడై బాధపడుతున్న యువకునికి సంస్థ దాతల సహాయంతో రూ.20వేలు ఆర్థిక సహాయంతోపాటు 25 కిలోల బియ్యం అందజేశారు.స్థానిక గొట్టిపాటి హనుమంత రావు కాలనీలో నివాసం ఉంటున్న పఠాన్ సుభానీ కుమారుడు జబ్బర్‌కు రెండు కిడ్నీలు పూర్తిగా పాడైపోయి డయాలసిస్ చేయించుకుంటూ ఆర్థికంగా ఎన్నో ఇబ్బందుల్లో ఉండటంతో హెల్పింగ్ హాండ్స్ సంస్థ వారు స్పందించారు.యువకుడి తల్లి కూడా కొన్ని సంవత్సరాల క్రితం ఇదే వ్యాధితో మరణించి ఉన్నారు.వారి తండ్రికి గత కొంతకాలంగా గుండెకి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ,చికిత్స చేయించుకొని ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నారు.దీంతో వాళ్ళ కుటుంబ పోషణ భారమైంది ఎటువంటి ఆసరా లేక బాధపడుతున్న సమయంలో,హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పఠాన్ ఖాదరవలి వెంటనే స్పందించి కమిటీ సభ్యులు మరికొందరు దాతల కలుపుకొని ఆ యువకుడి వద్దకు వెళ్లి,పరామర్శించి కమిటీ తరఫున రూ.5000,25 కిలోల బియ్యం బస్తా ఇవ్వటం జరిగింది. కార్యక్రమానికి హాజరైన సభ్యులు కొంతమంది అప్పటికప్పుడే స్పందించి ఆ యువకునికి పటాన్ సలీం రూ.500,షేక్ భాష రూ.2000,ఎస్,ఆర్ షూమార్ట్ రహిమ రూ.2000,షేక్ కాలేశా రూ.5000, విజయ సాయికుమార్ రూ.500,ఎస్‌కె టైలర్ రూ.500 ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానికులు కమిటీ పెద్దలు పాల్గొన్నారు.